క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని టౌన్–1 ఫీడర్ మరమ్మతులు, ట్రీ కటింగ్ నిమిత్తం విద్యుత్ సరఫరాలో బుధవారం అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శరత్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్–1 పరిధిలోని జలగంనగర్, ఎన్టీఆర్‌నగర్, కృషి బైపాస్, విద్యానగర్‌రోడ్డు, వాణి విద్యాలయం రోడ్డు, వేంసూరురోడ్డు వినియోగదారులు సహకరించాలని కోరారు.

బోనకల్‌కు నూతన ‘108’

బోనకల్: బోనకల్ మండలానికి 108 వాహనాన్ని ప్రభుత్వం కేటాయించింది. వాహనం పూర్తి జీపీఎస్ సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తుందని వైద్యాధికారి స్రవంతి తెలిపారు. ఎమర్జెన్సీ సాంకేతిక నిపుణులు కోటా భానుహాసన్, నంద్రు మనోహర్, పైలెట్ వెంకట్రావు, చక్రవర్తి ఉంటారన్నారు.

‘మహా పడావో’ను జయప్రదం చేయండి

ఏన్కూరు: ఈనెల 9, 10వ తేదీల్లో దేశవ్యాప్తంగా నిర్వహించే మహాపడావో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కళ్యాణ్ వెంకటేశ్వరావు కోరారు. మండల కేంద్రంలో సంఘం సమావేశం మంగళవారం నిర్వహించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, రాములు ఉన్నారు.

సాయుధ పోరాట యోధుడికి నివాళి

బోనకల్: మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తమ్మారపు వెంకట కోటయ్య(93) మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, తాటి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు ఉన్నారు.

4న ‘కార్మిక గర్జన’

కల్లూరు: ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో జరుగనున్న కార్మిక గర్జనను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకన్న పిలుపునిచ్చారు. మంగళవారం రైస్ మిల్లుల వద్ద హమాలీ కార్మికులు, ఆటో మోటార్ వర్కర్స్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ఏన్కూరు/ కొణిజర్ల: కస్తూర్బా, యూఆర్‌ఎస్, మోడల్‌స్కూల్స్‌లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ అండ్ వర్కర్స్‌ను రెగ్యులర్ చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు. ఏన్కూరు, కొణిజర్ల మండలంలోని బస్వాపురం కేజీబీవీలో 4న నిర్వహించే చలోహైదరాబాద్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. వర్కర్లు స్వప్న, శ్రీను, నాగమణి, మంగమ్మ, పుష్ప, స్టాఫ్ రాధమ్మ, అనసూర్య, కమలమ్మ, డి శ్రీను, కళావతి తదితరులు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ ఏజెంట్ల ఎంపిక

కల్లూరు రూరల్: రానున్న అసెంబ్లీ ఎన్నికలలో సత్తుపల్లి నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ ఏజంట్ల ఎంపికకు సంబంధించి నివేదికను మంగళవారం కొండూరి కిరణ్‌కుమార్‌కు డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అందజేశారు. పుచ్చకాయల వీరభద్రం పాల్గొన్నారు.

లైబ్రరీకి పుస్తకాలు

కల్లూరు రూరల్: పెద్దకోరుకొండి ఏర్పాటు చేస్తున్న లైబ్రరీకి కల్లూరుకు చెందిన ప్రముఖ న్యాయవాది పెదబోయిన రామ నర్సింహారావు రూ.10 వేల విలువగల పుస్తకాలను వితరణగా అందజేశారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మధిర: రైతుబీమా పథకానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం 14,691 మంది రైతులకు 13,570 మంది రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని, మిగిలిన వారు ఈనెల 5వ తేదీలోపు చేసుకోవాలని పేర్కొన్నారు.

వైద్యశిబిరం

కల్లూరు: పట్టణంలోని శాంతినగర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్యకాంత్ 60 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎంపీటీసీ కొండూరు కిరణ్‌కుమార్, ఎఎన్‌ఎం రజని, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్ల కలకకు చికిత్స

మధిర: మధిర పట్టణంలోని సీపీఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కళ్ల కలకకు మంగళవారం చికిత్స అందించారు. కళ్ల కలకలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి కంటి చుక్కల మందు వేశారు. ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ ప్రభుదయాల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కలుపు కష్టాలు

పత్తిలో విపరీతంగా పెరుగుతున్న కలుపు మొక్కలు

- అధిక వర్షాలతో పాటు చేసే అవకాశం కరువు
- కూలీలు పెట్టి తీయించలేక మందులు కొడుతున్న వైనం



కలుపు మందు కొడుతున్న రైతు



పత్తి చేనులో విపరీతంగా పెరిగిన కలుపు

కొణిజర్ల: గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పత్తి రైతులకు కష్టాలు పెరిగాయి. ఓ వైపు వర్షాలకు పత్తి ఎర్రబారి ఎదుగుదల తగ్గిపోతుంటే మరో వైపు పత్తిలో కలుపు పెరిగిపోయి తీయడానికి పాటు చేసే అవకాశం లేక కూలీలతో కలుపు తీయించడానికి రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. రైతులకు అదనపు ఖర్చులు పెరుగుతున్నాయి.

కొణిజర్ల మండలంలో సుమారు 14 వేల ఎకరల్లో పత్తి పంట సాగు చేస్తున్నారు. మండలంలో అధిక శాతం నల్ల రేగడి భూములే ఉన్నాయి. ఎర్రనేలల్లో సైతం పది రోజులుగా ఎడతెరిపి వర్షాలు కురియడంతో పత్తిలో కలుపు విపరీతంగా పెరిగి పోయింది. పత్తి మొక్కల కంటే కలుపే అధికంగా కనిపిస్తోంది. రెండు రోజులుగా వరుణుడు శాంతించడంతో రైతులు పత్తిలో కలుపు తీయించడం, మందులు చల్లడం వంటి పనులు చేస్తున్నారు. అయితే కలుపు విపరీతంగా పెరిగిపోవడంతో కలుపు తీసేందుకు కూలీల సంఖ్య బాగా పెరిగి ఖర్చు పెరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీలను పెట్టి తీయించలేని రైతులు కలుపు మందు పిచికారీ చేస్తున్నారు. పత్తిలో పాటుచేసే అవకాశం కూడా లేక నల్ల రేగడి నేలల్లో రైతులు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కలుపు మందు పిచికారీ చేసినప్పటికీ మొక్క ఎదుగుదల ఆశించిన మేర లేదని రైతులు చెబుతున్నారు.

కలుపు విపరీతంగా పెరిగింది



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తిలో పాటు చేయలేని పరిస్థితి రావడంతో కలుపు బాగా పెరిగి పోయింది. కలుపు తీయించేందుకు కూలీలను పెడితే ఖర్చు బాగా అవుతున్నది. కలుపు నివారణ మందు పిచికారీ చేశాను. మళ్లీ వానలు పడుతున్నాయి. పత్తి ఈ ఏడాది పండేది కష్టమే అనిపిస్తున్నది.

– బానోత్ రవి, రైతు, మల్లుపల్లి

రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



అధిక వర్షాల వల్ల పత్తిలో తేమ శాతం పెరిగి మొక్కల పెరుగుదల లోపిస్తుంది. రైతులు వానలు తగ్గిన వెంటనే కలుపు తీయించి మోతాదు ప్రకారమే యూరియా కాంప్లెక్స్ ఎరువులు వేయాలి. అధిక నీరు నిల్వ ఉండి ఎక్కడైనా మొక్కలు వడలి ఎండిపోయినట్లు కనిపిస్తే కాపర్ ఆక్సీక్లోరైడ్ నీటిలో కలిపి మొక్క తడిచేలా పిచికారీ చేయాలి.

– డి.బాలాజీ, ఏఓ కొణిజర్ల

ఆర్టీసీ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు



సత్తుపల్లిటౌన్: పాలాభిషేకం చేస్తున్న ఉద్యోగులు పక్కన ఎమ్మెల్యే సండ్ర, నాయకులు



వైరా: పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్, ఆర్టీసీ ఉద్యోగులు

సత్తుపల్లిటౌన్: ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగు నింపిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆర్టీసీ ఉద్యోగులందరు రుణపడి ఉంటారని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మంగళవారం సత్తుపల్లి ఆర్టీసీ డిపో వద్ద టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలోకి విలీనం చేసినందుకు హర్షిస్తూ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపుతూ డిపో ఆర్టీసీ ఉద్యోగులు సీఎం కేసీఆర్, రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో అదనంగా రెండు ప్లాట్‌ఫాంలు, కల్లూరు బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఉద్యోగులు సత్కరించారు. వెల్ఫేర్ కమిటీ సభ్యులు కిరణ్‌బాబు, కార్మికులు పాల్గొన్నారు.

అన్ని రంగాల ఉద్యోగులకు అండగా..

వైరా: అన్ని రంగాల ఉద్యోగులకు ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులను చేయడంతో సీఎం కేసీఆర్ వారి జీవితాల్లో వెలుగులు నింపారని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. మంగళవారం వైరా ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశ కమిటీ సభ్యుడు కట్టా కృష్ణార్జునరావు, డాక్టర్ కాపా మురళీ కృష్ణ, డాక్టర్ కోటయ్య, వనమా విశ్వేశ్వరరావు, బీబా , సక్కుబాయి, సురేష్, శ్రీనివాసరావు, శివ, నాగరాజు పాల్గొన్నారు.

ప్రతీ రైతుకు సూచనలు అందించాలి



మాట్లాడుతున్న నరసింహారావు

వేంసూరు: వానాకాలంలో వివిధ రకాల పంటల సాగు చేస్తున్న రైతుల వ్యవసాయ క్షేత్రలను ఏఈఓ లు పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు వ్వడంతో పాటు క్రాఫ్ బుకింగ్ చేయాలని సత్తుపల్లి ఏడీఏ నరసింహారావు తెలిపారు. వేంసూరు రైతువేదికలో మంగళవారం ఏఈఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో నూతన పట్టాపొందిన అర్హులైన రైతులతో రైతుబీమాకు దరఖాస్తు చేసుకునేలా, పీఎం కిసాన్ ఈ కేవైసీ చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాంమోహన్, ఏఈఓలు కైసర్‌బి, అక్షర, అనూష, రీమ, కావ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తాం..



సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న డీఈ రామారావు

కొణిజర్ల: సాధ్యమైనంత త్వరిత గతిన పనులు పూర్తి చేసి రైతులకు విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని డీఈ నంబూరి రామారావు అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని అంజనాపురం వద్ద పెద్దేరు పొంగి ప్రవహించడంతో వరద తాకిడికి దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్‌లు, విద్యుత్ స్తంభాలు, కన్‌స్ట్రక్షన్‌ను మంగళవారం పరిశీలించారు. అంజనాపురం, రామచంద్రాపురం గ్రామాలలో నీట మునిగిన డీటీఆర్ (ట్రాన్స్‌ఫార్మర్)లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ చల్లా రఘోత్తమరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కుల మతాలకు అతీతంగా..



పెనుబల్లి: కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



ఏన్కూరులో ఎమ్మెల్యే రాములు నాయక్..

పెనుబల్లి: పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆదుకునేది ముఖ్యమంత్రి కేసీఆరే అని, కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మంగళవారం స్థానిక సప్తపది ఫంక్షన్‌హాల్‌లో మండల పరిధిలోని 75 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని రామచందర్‌రావు గ్రామానికి చెందిన పది కుటుంబాలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎంపీపీ లక్కినేని అలేఖ్య, తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీఓ కావూరి మహాలక్ష్మి , నీలాద్రి ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, పెనుబల్లి సర్పంచ్ తావు నాయక్, ఎంపీటీసీ లక్ష్మీకాంత, కనగాల వెంకట్రావు, మందడపు అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని రుద్రాక్షపల్లి గ్రామంలో ఎంపీ బండి పార్థసారథిరెడ్డి సహకారంతో ఏడు అంగన్‌వాడీ సెంటర్లకు, విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, పశువైద్యశాలకు ఫ్రిజ్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అందించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీలో పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి శ్రీధర్‌రెడ్డి, రైతు సమన్వయ అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ పూచి చిలకమ్మ, ఎంపీపీ దొడ్డా హైమావతి, దొడ్డా శంకర్‌రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ అలీ, భద్రి, నడ్డి శ్రీను, దామోదర్, మూడి బాలాజీరెడ్డి, కొండపల్లి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ విజయం ఖాయం

ఏన్కూరు: రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. స్థానిక రైతువేదికలో మంగళవారం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలో రూ.14 కోట్ల కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పలు గ్రామాల నుండి 30 కుటుంబాలు ఎమ్మెల్యే రాములు నాయక్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ ముజాహిద్, ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, నాయకులు బాణోతు సురేష్‌నాయక్, భూక్యలాలు, మేడ ధర్మారావు,భూక్య చందులాల్, వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం



మహిళలతో మాట్లాడుతున్న సుధాకర్

కల్లూరు రూరల్: పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని నాయకులు కొండూరి సుధాకర్ అన్నారు. మంగళవారం పెద్ద కోరుకొండిలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టో అందించి, ప్రచారం చేశారు. డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, నాయకులు వెంకటేశ్వరరావు, జనార్దన్, వీరబాబు, అభిలాష్, కిరణ్, వీరయ్య పాల్గొన్నారు.

ఆటోను ఢీ కొన్న కారు

కల్లూరురూరల్: కూలీల ఆటోను కారు ఢీకొన్న ఘటన మండలంలోని చెన్నూరులో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలపరిధిలోని యజ్ఞనారాయణపురం గ్రామానికి చెందిన 13 మంది కూలీలు కలుపు తీసేందుకు గంపలగూడెం మండలం మిట్టగూడెంకు ఆటోలో వెళ్తున్నారు. గంపలగూడెం వైపు నుంచి వస్తున్న కారు చెన్నూరు సెంటర్‌లో ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సర్పంచ్ రావి సూర్యనారాయణ కూలీలకు ప్రథమ చికిత్ర చేయించారు. ఇద్దరిని ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తన్నీరు కృష్ణార్జునరావు ఆస్పత్రి చేరుకొని గాయపడ్డ కూలీలు పరామర్శించారు.

తల్లిపాలు పిల్లలకు శ్రేయస్కరం



సత్తుపల్లి: కాకరపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

తల్లిపాలు పిల్లలకు శ్రేయస్కరమని పలువురు సూచించారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం అంగన్‌వాడీ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణులకు, తల్లులకు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: ర్యాలీలో అంగన్‌వాడీలు, తల్లులు



ఎర్రుపాలెం: జమలాపురంలో అవగాహన..


పొంగులేటి పర్యటన



పొంగులేటిని సన్మానిస్తున్న సర్పంచ్

తల్లాడ: టీపీసీసీ ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం తల్లాడలో పర్యటించారు. నారాయణపురంలో సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి బ్రహ్మారెడ్డి దంపతులు, పొట్టేటి జనార్దన్ రెడ్డి పొంగులేటిని సన్మానించారు. అనంతరం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, నాయకులు కొండూరి సుధాకర్, నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్‌రావు, యర్రి నరసింహారావు, వెంకటనారాయణ, తుమ్మలపల్లి రమేష్, గొడుగునూరి శ్రీనివాసరెడ్డి, సీతారాములు, సీతారామిరెడ్డి,వెంకటనారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డి, అక్బర్ పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాల తనిఖీ



తనిఖీ చేస్తున్న చైర్‌పర్సన్ లత

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని 18, 7వ వార్డుల్లోని బస్తీ దవాఖానాలను మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం 6వ వార్డులో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వైస్ చైర్‌పర్సన్ విద్యాలత, 6వ వార్డు కౌన్సిలర్ వరలక్ష్మీ, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పృథ్వీ, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

‘అంగన్‌వాడీ’ల సమస్యలు పరిష్కరించాలి

వైరా: అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం వైరాలోని సీపీఐ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే రాములునాయక్‌కు వినతి పత్రం ఇచ్చారు. బాబు, రావి శివరామకృష్ణ, గోపాలరావు, జాగర్లమూడి రంజిత్, భూక్యా లలిత, రాజ్యం, జ్యోతి, స్రవంతి, సావిత్రి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనానికి వేలం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో పట్టుబడిన ఒక కారుకు మంగళవారం వేలంపాట నిర్వహించారు. ఈ పాటలో జీఎస్టీతో కలిపి రూ.3.71 లక్షల ఆదాయం ఎక్సైజ్ శాఖకు లభించింది. మరో ఆటో, ద్విచక్ర వాహనానికి కూడా వేలం ప్రకటించినప్పటికీ అధిక ధరలు ఉన్నాయని ఎవరూ ముందుకు రాలేదు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రాజశేఖర్, టాస్క్‌ఫోర్స్ సీఐ విజయేందర్ పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి



మాట్లాడుతున్న మనవతారాయ్

కల్లూరు: మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులు ఆపాలని, దాడులు చేసిన వారిని, మహిళలను హింసించిన వారిని కఠినంగా శిక్షించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ పేర్కొన్నారు. సోమవారం మణిపూర్‌లో క్రైస్తవులపై దాడికి నిరసనగా తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్, ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్‌ల సంయుక్త ఆధ్వర్యంలో కల్లూరు ప్రధాన సెంటర్ నుంచి ఆర్‌డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బిషప్ ఎండీ.సుదర్శనం , ఎన్‌సీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ దేవ సహాయం, బీఎస్పీ జిల్లా కార్యదర్శి గోగుల వెంకటేశ్వరరావు, ఏఐసీసీ, నాయకులు నిర్మల్ కుమార్, సంజీవరావు, గుర్రాల సత్యానందం, ఎబినేజర్, జాన్ పరంజ్యోతి, దయాకర్ నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీకి తరలిన నాయకులు

సత్తుపల్లి: మణిపూర్‌లో క్రిష్టియన్స్‌పై జరుగుతున్న దాడులకు నిరసనగా ఎన్‌సీసీ ఆధ్వర్యంలో హైద్రాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే ర్యాలీకి రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్ ఆధ్వార్యాన సత్తుపల్లి నుంచి ఎన్‌సీసీ నాయకులు మంగళవారం తరలివెళ్లారు. పొలిటికల్ వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పింగళి సామేలు, ప్రధాన కార్యదర్శి ఏసుదాసు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు జాన్ మార్క్, ఏసుపాదం, జార్జ్, దానియే ఉన్నారు.

‘డబుల్ ’ నిర్మాణాలు పూర్తిచేయాలి

మధిర: పట్టణంలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాల త్వరగా పూర్తి చేయాలని టీడీపీ ఖమ్మం పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి వేమూరి సునిల్, పార్టీ నాయకులు మేడా వెంకటేశ్వరరావు, చెరుకూరి కృష్ణారావు, మైనేడి జగన్మోహన్‌రావు, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

సత్తుపల్లిటౌన్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు నూతన వేతన సవరణ కమిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం నియమించి 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని పీఆర్టీయూటీఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చిత్తలూరి ప్రసాద్ డిమాండ్ చేశారు. మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పట్టణంలోని ప్రభుత్వ బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలల్లో నిర్వహించారు. వేము రత్నాకర్, మధుసూదనాచారి, రవిచంద్ర, ఇందిరా, యాకోబు, ఆదిశేషు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి




మాట్లాడుతున్న సునిల్

మధిర: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెలలో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి సునిల్ మాదిగ తెలిపారు. మధిరలోని శ్రీనిధి జూనియర్ కళాశాలలో మాదిగ విద్యార్థుల సమ్మేళనాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, నాయకులు రఘువరన్, హనుమంతురావు, రామారావు, హరీష్, శ్రీనివాస్, రాజేష్, పాల్గొన్నారు.


నష్టపరిహారం ఇవ్వాలి

ఏన్కూరు: మండలంలో ఇటీవల కురిసిన భారీవర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్యాంసుందర్‌నాయక్ డిమాండ్ చేశారు. మండల పరిధిలో దెబ్బతిన్న పంటలను, రోడ్లను, కల్వర్టులను మంగళవారం పరిశీలించారు. పార్టీ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరావు, నల్లమోతుల రమేష్, గుగులోతు శశికిరన్, చింతనబోయిన రాందాస్, కృష్ణ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి



బోనకల్: నిల్వ నీటిని పారబోస్తున్న సిబ్బంది



చింతకానిలో..

బోనకల్: పరిసరాలను ప్రతీ ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండొచ్చని ఎంపీడీఓ వేణుమాధవ్ అన్నారు. మండలంలోని ముష్టికుంట్లలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ షేక్ బీజాన్‌బీ, ఎంపీఓ శాస్త్రీ, కార్యదర్శి రఘు, షేక్ హుస్సేన్, ఏఎన్‌ఎంలు, ఆశలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చింతకాని: మండలంలోని గ్రామాల్లో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. నీటి నిల్వ ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి దోమల నివారణ మందును పిచికారీ చేశారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824
రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990
వైరా ఐ. రాందాస్ - 98898 81843
ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
మధిర వీరబాబు - 98498 64638
సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
ఎన్. జయరాజు - 96528 68642
రవికుమార్ - 99499 27792